క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కె రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ పోస్టాఫీసు, పెద్దఅంబర్‌పేట పారిశ్రామిక వాడ, లక్ష్మారెడ్డిపాలెం ఫీడర్ల పరిధిలోని కాలనీలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వైభవంగా అమావాస్య పల్లకీ సేవ


జిన్నాయిగుట్టలో శ్రీలక్ష్మినరసింహా స్వామి

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని జిన్నాయిగుట్ట శ్రీలక్ష్మినరసింహా స్వామి ఆలయంలో వైభవంగా అమావాస్య పల్లకీ సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి నరసింహా విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి ఆలయ మాఢ వీధుల్లో ఊరేగించారు. భక్తులకు నక్షత్ర హారతి దర్శనాన్ని కల్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గోనమోని శివశంకర్, పూజారులు అజయ్‌శర్మ, మురళీశర్మ, పాలక మండలి సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధర్నా


మంఖాల్‌లో ధర్నాలో మాట్లాడుతున్న నాయకులు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని మంఖాల్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌లను సాధించే వరకు తాము పోరాటం చేస్తామని సాధన సమితి సభ్యులు పేర్కొన్నారు. ఆ గ్రామ వార్డు కార్యాలయం వద్ద జేఏసీ సభ్యులు చేపట్టిన ధర్నా శుక్రవారం ఏడో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వారు వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ భూమిలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్‌లను ఇతర ప్రాంతాల వారికి పంపిణీ చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పండుగలు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక

హయత్‌నగర్: పండగలను సామరస్యంగా జరుపుకోవాలని, పండగలు ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలని ఎల్‌బీనగర్ డీసీపీ సాయిశ్రీ అన్నారు. ఈ నెల 28న వినాయక నిమజ్జనం, మిలాద్–ఉన్–నబీ ఒకే రోజు జరగనుండటంతో శుక్రవారం ఆమె హయత్‌నగర్‌లోని హయత్‌బక్షీ మసీద్‌లో ముస్లింలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎవరి సాంప్రదాయం ప్రకారం వారి పండగలను జరుపుకోవాలని, ఇతరుల మనోభావాలను గౌరవించాలని కోరారు. మిలాద్ ఉన్ నబీని ఎలాంటి ఆటంకం లేకుండా జరుపుకునేందుకు తమ వంతు సహాయ సహకరాలు అందిస్తామన్నారు. షోషల్ మీడియాలో వచ్చే ఎలాంటి పుకార్లను నమ్మవద్దని సీఐ వెంకటేశ్వర్లు సూచించారు. ఇస్లాం ఎప్పుడు ఇతరులకు హాని చేయాలని చెప్పదని, ప్రతి ముస్లిం ఇతరుల పట్ల గౌరవంగా మెలగాలని మసీద్ మౌలానా రఫీఖ్ అహ్మద్ తెలిపారు. హయత్‌నగర్‌లో హిందు, ముస్లింలు ఎంతో కాలంగా కలిసి మెలసి జీవిస్తున్నారని, దీనిని కొనసాగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ కోటేశ్వర్‌రావు, వనస్థలిపురం ఏసీపీ భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యం

మీర్‌పేట: ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్‌ఐ ఈరోజీ తెలిపిన వివరాల ప్రకారం. నందనవనంకు చెందిన ఇప్పా వెంకటేశం(40) కొంత కాలంగా మానసిక స్థితి సరిగ్గా లేకపోవడంతో ఎర్రగడ్డ మానసిక వైద్యశాలలో చికిత్స చేయించుకున్నాడు. ఇటీవల ఇంటికి వచ్చిన వెంకటేశం ఈనెల 9న ఉదయం ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఆచూకీ కోసం వెతికినా ప్రయోజనం లేకపోవడంతో భార్య పద్మ శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు

ఆమనగల్లు: మండల పరిధిలోని మంగళపల్లి–చెన్నారం మధ్య ఉన్న వాగుపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.50 లక్షలు మంజూరు చేసిందని వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మంగళపల్లిలో మాట్లాడుతూ.. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో శంకర్, మురళి, వెంకటేశ్, తానయ్య, జంగయ్య, పాల్గొన్నారు.

రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం


తుక్కుగూడ బహిరంగ సభ ఏర్పాట్లపై మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి

• మేయర్ చిగురింత పారిజాత


బడంగ్‌పేట: మాట్లాడుతున్న మేయర్ పారిజాత

బడంగ్‌పేట్: కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈ నెల 17న తుక్కుగూడలో నిర్వహించబోయే విజయభేరి బహిరంగసభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు, అభిమానులకు బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కలల సాకారం చేసిన సోనియగాంధీ మహేశ్వరం నియోజకవర్గానికి వస్తున్నారన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ వర్కింగ్ కమిటీ సమావేశానికి ప్రతీ ఒక్కరు హాజరు కావాలని కోరారు. ఈ వేదిక నుంచి సోనియాగాంధీ పార్టీ శ్రేణులకు దిశనిర్దేశం చేయనున్నారన్నారు. సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు సుదర్శన్‌రెడ్డి, మనోహర్, బాలునాయక్, శ్రీనివాస్‌రెడ్డి, అమృతనాయుడు, ఐలమ్మ తదితరులు పాల్గొన్నారు.

తుక్కుగూడలో..

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని ఈ-సిటీలో ఈ నెల 17న కాంగ్రెస్ నిర్వహించబోయే విజయభేరి సభను విజయవంతం చేయాలని పీసీసీ కార్యదర్శి గోగికర్ జానకిరామ్ పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభకు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు ఇతర నాయకులు హాజరు కానున్నట్లు చెప్పారు. పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు జంపన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ఏర్పాట్ల పరిశీలన

ఈ నెల 17న తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని ఈ-సిటీలో కాంగ్రెస్ నిర్వహించబోయే విజయభేరి బహిరంగ సభ ఏర్పాట్లను శుక్రవారం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, తెలంగాణ ఇన్‌చార్జి మాణిక్ రావ్ ఠాక్రే, జాతీయ నాయకులు జైరాం రమేశ్, పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సభ వేదిక, జనాలు కూర్చునే గ్యాలరీలు, లోపలికి ప్రవేశించే ద్వారాల ఏర్పాట్ల పనులను పరిశీలించారు. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలు హాజరయ్యే ఈ సభకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తగ్గు జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎల్‌పీ నేత భట్టి విక్కమార్క, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్యేలు సంపత్, రంగారెడ్డి, వంశీచందర్‌రెడ్డి, షబ్బీర్‌అలీ, మాజీ ఎంపీలు మల్లు రవి, అంజన్‌కుమార్ యాదవ్, డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి, మహేశ్వర నియోజకవర్గ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, చిగురింత నర్సింహ్మారెడ్డి, జానకిరామ్, పాల్గొన్నారు.

వరదల నుంచి కాపాడింది 'మోక్షగుండం'

• మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి

మీర్‌పేట: మూసీ వరదల నుంచి హైదరాబాద్ నగరాన్ని కాపాడిన మహోన్నత వ్యక్తి మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని మాజీ ఎమ్మెల్యే, టీకేఆర్ కళాశాల ఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఇంజనీర్స్‌డే సందర్భంగా టీకేఆర్ కళాశాలలోని విశ్వేశ్వరయ్య విగ్రహానికి ఆయన పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ గతంలో హైదరాబాద్ నగరం ముంపునకు గురై ఎంతో మంది ప్రజలు జలసమాదయ్యారని గుర్తు చేశారు. దీంతో అప్పటి నిజాం కోరిక మేరకు విశ్వేశ్వరయ్య మూసీ నదిపై గండిపేట, హిమాయత్‌సాగర్ నిర్మించారన్నారు. అనంతరం ఆర్‌సీఐ, డీఆర్‌డీఓ శాస్త్రవేత్త ఎస్ కరుణానిధి, టీకేఆర్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రామస్వామిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ హరినాథ్‌రెడ్డి, ట్రెజరర్ అమర్‌నాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న తీగల కృష్ణారెడ్డి

అడ్మిషన్లు రాబట్టడంలో విఫలం: బీజేవైఎం

తలకొండపల్లి: ఇటీవల మంజూరైన ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఒక్క అడ్మిషన్ కూడా రాకపోవడం దారుణమని బీజేవైఎం తాలూకా కన్వీనర్, ఉప సర్పంచ్ అనిల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు కలిసి అలుపెరుగని పోరాటం చేయడంతోనే కళాశాల మంజూరైందని తెలిపారు. కానీ ఈ విషయంపై ప్రచారం కల్పించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు విఫలమయ్యారని మండిపడ్డారు. ఓ పురాతన, శిథిల భవనంలో కాలేజీని ప్రారంభించడంతో ఎవరూ రావడం లేదని తెలిపారు.

సభ విజయవంతం చేయండి

కందుకూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు శనివారం సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించబోయే బహిరంగ సభకు మండలం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ సురేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. మధ్యాహ్నం 2 గంటలకు నార్లాపూర్ వద్ద బాహుబలి పంప్ ద్వారా కృష్ణా జలాలను ఎత్తిపోసే పనులను సీఎం ప్రారంభిస్తారని, అనంతరం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలంలోని బొంగురాలమిట్ట వద్ద నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ ఎత్తున తరలిరావాలని వారు కోరారు. పీఏసీఎస్ చైర్మన్ డి.చంద్రశేఖర్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు లక్ష్మినర్సింహారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మన్నే జయేందర్, ఎంపీటీసీ రాములు, శేఖర్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.


కందుకూరులో విలేకరులతో మాట్లాడుతున్న జెడ్పీటీసీ

శ్రీలలిత సహస్రనామ పారాయణం


లలిత సహస్రనామ పారాయణంలో పాల్గొన్న భక్తులు

మీర్‌పేట: శ్రావణమాసం చివరి రోజు సందర్భంగా మీర్‌పేట శివసాయినగర్ కాలనీలోని గౌరీ నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీగాయత్రి సేవా సంఘం, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సహస్రనామ కుంకుమార్చన, శ్రీ లలితా సహస్రనామ పారాయణం నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు సంతోష్‌రెడ్డి, వెంకటకృష్ణారావు, వెంకటరమణ, గాయత్రి సేవా సంఘం ప్రతినిధులు శ్రీనివాస ప్రసాద్, శివరామ ప్రసాద్, గంగా రామకృష్ణ ప్రధాన అర్చకులు లక్ష్మీగణపతిరావు పాల్గొన్నారు.


నవరాత్రి ఏర్పాట్లపై నిర్లక్ష్యం తగదు


వంటా వార్పుతో నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు

చైతన్యపురి: గణపతి నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లలో జీహెచ్‌ఎంసీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి విమర్శించారు. శుక్రవారం కొత్తపేటలోని జీహెచ్‌ఎంసీ ఈస్ట్ జోనల్ కార్యాలయం వద్ద నియోజకవర్గంలోని బీజేపీ కార్పొరేటర్ల ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జోనల్ కమిషనర్ అందుబాటులో లేకపోవటంతో జడ్సీ ఛాంబర్ వద్దే వంటావార్పు నిర్వహించి నిరసన తెలియజేశారు. అనంతరం కార్యాలయంలో సరూర్‌నగర్ డీసీకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సామ మాట్లాడుతూ, రంజాన్, క్రిస్మస్ పండగలప్పుడు తప్ప అధికారులు గణపతి నవరాత్రులకు స్పందించటం లేదని ఆరోపించారు. కాలనీలలో శానిటేషన్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, రోడ్లు ఊడ్చిన చెత్తను కూడా తొలగించకుండా వదిలేస్తున్నారని ఆరోపించారు. గణేశ్ ఉత్సవాలు త్వరలో ప్రారంభం కాబోతున్నా చెట్ల కొమ్మలు తొలగించలేదని, రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభించలేదని ఆరోపించారు. కనీసం కార్పొరేటర్లు, అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, రంగానర్సింహ గుప్తా, వంగా మధుసూదన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, చింతల అరుణ సురేందర్‌రెడ్డి, లచ్చిరెడ్డి, నవజీవన్‌రెడ్డి, పవన్‌కుమార్, బీజేపీ నాయకులు శ్రీనివాసరెడ్డి, జయప్రకాష్, వివేకానందరెడ్డి, శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇండోర్ స్టేడియంలో కబడ్డీ పోటీలు

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో స్టేట్ లీగ్ ఇంటర్ డిపార్ట్‌మెంటల్ కబడ్డీ చాంపియన్‌షిప్ పోటీలు జరుగుతున్నాయి. రెండ్రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో శుక్రవారం తెలంగాణ పోస్టల్–హెచ్‌ఏఎల్, యూబీఐ–ఎస్‌బీఐ జట్లు తలపడ్డాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ సభ్యులు ఎం రవికుమార్, జగన్‌మోహన్, అంతర్జాతీయ కోచ్ శ్రీనివాస్, భాస్కర్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.


కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

యువకుడి అదృశ్యం

పహాడీషరీఫ్: నమాజ్‌కని ఇంటినుంచి వెళ్లిన ఓ యువకుడు కనిపించకుండా పోయిన సంఘటన బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాలు.. అల్‌జాబ్రీ కాలనీకి చెందిన అబ్దుల్ రహమాన్ (36) ఈనెల 14న ప్రార్థనల కోసమని ఇంటినుంచి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ విషయమై రహమాన్ భార్య కౌసరున్నీసా శుక్రవారం బాలాపూర్ పీఎస్‌లో ఫిర్యాదు చేసింది. ఆచూకీ తెలిసినవారు పోలీస్‌స్టేషన్‌లో గాని 87126 62366 సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

ప్రజారోగ్యమే ధ్యేయం

కడ్తాల్: ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయమని, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు పి.రాములు అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గంలోని పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మధుసూదన్ ఆయా మండలాల నాయకులు ఉన్నారు.

కార్యదర్శులకు రెగ్యులరైజేషన్ సర్టిఫికెట్లు

తలకొండపల్లి: మండల పరిధిలోని 14 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులను శుక్రవారం కలెక్టరేట్‌లో సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, ఎంపీపీ, నిర్మల, ఎంపీడీఓ శ్రీకాంత్, సర్పంచ్ లలిత, జ్యోతయ్య, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్, కార్యదర్శి రాఘవేందర్, జ్యోతయ్య పాల్గొన్నారు.

రేపు రైతాంగ పోరాట వార్షికోత్సవాలు

ఆమనగల్లు: పట్టణంలో ఆదివారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలు నిర్వహించనున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం నేత కానుగుల వెంకటయ్య తెలిపారు. ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కందుకురు జగన్, శివశంకర్, శివ, లాలునాయక్, పెంటయ్య, వినోద్ తదితరుల పాల్గొన్నారు.

యువ ఇంజనీర్లకు ఆదర్శం 'మోక్షగుండం'

ఇబ్రహీంపట్నం రూరల్: యువ ఇంజనీర్లకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆదర్శప్రాయుడని జెఎన్‌టీయూ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఏపీఎస్ఎస్ కుమారస్వామి అన్నారు. ఎంపీపటేల్‌గూడ సమీపంలోని విశ్వేశ్వరయ్య ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఇంజనీరింగ్ డేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కె.లక్ష్మినారాయణ, వైస్ చైర్మన్ రాములు, కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, కోశాధికారి శ్రీధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రమేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి గౌరవప్రదమైనది

కడ్తాల్: విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని నోడల్ అధికారి జంగయ్య అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న హెచ్‌ఎం విజయ, బాలికల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు సుశీలను శుక్రవారం ఘనంగా సన్మానించారు. అన్నింటికన్నా ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని తెలిపారు. పీఆర్టీయూ నాయకులు పద్మావతి, ధనంజయ్‌గౌడ్, హెచ్‌ఎం అరుణ, ఉపాధ్యాయులు క్రాంతికుమార్, శైలజ, స్వరూపరాణి, రోహిణిలత, జ్యోతిర్మయి, కౌసల్య పాల్గొన్నారు.

'ఐక్యత' చేయూత

ఆమనగల్లు: విఠాయిపల్లికి చెందిన మదనాపురం మంగమ్మ ఇంటి నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ సాయం అందించింది. గ్రామానికి చెందిన మదనాపురం వెంకటయ్య రెండు నెలల క్రితం ఆకస్మికంగా మృతిచెందాడు. ఇతనికి భార్య మంగమ్మతో పాటు ముగ్గురు ఆడ పిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. శుక్రవారం ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్‌ను అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పర్వతాలు, నాయకులు శ్రీధర్‌నాయక్, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

మంత్రి పదవికి సబితారెడ్డి రాజీనామా చేయాలి

కాంగ్రెస్ నాయకుల డిమాండ్

మహేశ్వరం: మహేశ్వరం ఎంపీపీ రఘుమారెడ్డి తన పదవికి రాజీనామ చేసినట్లు కాంగ్రెస్ నుంచి గెలుపొందిన మంత్రి సబితారెడ్డి రాజీనామా చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త మనోహర్‌రెడ్డి, మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ ఎనుగు జంగారెడ్డి, చిగురింత నర్సింహారెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కప్పాటి పాండు రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని తుక్కుగూడ కాంగ్రెస్ విజయ భేరి సభ వేదిక వద్ద విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీపీ కోరుపోలు రఘుమారెడ్డి బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా తన పదవికి రాజీనామా చేసిన కూడా మంత్రి అనుచరులు అవాకులు, చవాకులు పేల్చుతున్నారని తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. నీతి, నిజాయితీ కలిగిన రఘుమారెడ్డి ఒక పార్టీ నుంచి గెలిచి మరో పార్టీలో చేరిన 16 గంటల్లోనే తన పదవికి రాజీనామా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి సబితారెడ్డి కూడా తన మంత్రి పదవికి రాజీనామ చేయాలన్నారు. కాంగ్రెస్ బీఫాం పైన పోటీ చేసి గెలిచి తన స్వార్థం కోసం బీఆర్ఎస్‌లో చేరిన మంత్రి సబితారెడ్డి 24 గంటల్లో ఎమ్మెల్యే, మంత్రి పదవులకు రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండల అధ్యక్షుడు సభావత్ కృష్ణా నాయక్, నియోజకవర్గ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ వత్తుల నారాయణ, మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు నేనావత్ రాజు నాయక్, సీనియర్ నాయకులు సరికొండ పాండు, అంగోత్ కృష్ణా నాయక్, పాండు నాయక్, కొండల్ రెడ్డి, కొమురయ్య, కుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కొత్త మనోహర్‌రెడ్డి, పాండు రంగారెడ్డి, జంగారెడ్డి, నర్సింహారెడ్డి

బాలుడి అదృశ్యం


బాబారావు (ఫైల్)

పహాడీషరీఫ్: ఇంటిముందు ఆడుకుంటున్న బాలుడు అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్ర పూణెకు చెందిన పూజా పాంచాలి తన ఇద్దరు కుమారులతో కలిసి రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని జల్‌పల్లి శ్రీరాంకాలనీలో నివాసం ఉండే తన సోదరుడు వైభవ్ పాంచాలి ఇంటికి వచ్చింది. శుక్రవారం ఉదయం 10 గంటల సమయంలో పూజ కుమారుడు ఓంకార్ బాబారావు(10) ఇంటిముందు ఆడుకుంటూ ఉండగా కాసేపయ్యేసరికి కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యులు బాలుడి ఆచూకీ కోసం ఎంత వెతికినా కనిపించలేదు. అతడి మేనమామ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఆచూకీ తెలిసినవారు పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో గాని 87126 62367 నంబర్‌లోగానీ సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించం

ఆమనగల్లు: కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ వార్డు సభ్యులు వస్పుల సాయిలు, మల్లేశ్‌నాయక్ అన్నారు. ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌పై ఎంపీపీ అనిత చేసిన విమర్శలను ఖండించారు. పట్టణంలో వారు విలేకరులతో మాట్లాడుతూ పార్టీలో లేనివారిని పక్కన కూర్చోబెట్టుకుని బీఆర్ఎస్ అభ్యర్థిని మార్చాలని ఎలా కోరుతారని ప్రశ్నించారు. జంతుక కిరణ్, వడ్డె వెంకటేశ్, భాస్కర్, జంగయ్య, దేవేందర్ పాల్గొన్నారు.

పోస్టాఫీసుల్లో సత్వర సేవలు

కందుకూరు: పోస్టాఫీసు పరిధిలో అమలవుతున్న ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హెడ్‌క్వార్టర్ రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ టీఎం శ్రీలత సూచించారు. మండల పరిషత్ సమావేశపుహాల్‌లో డాక్ కమ్యూనిటీ ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం.. పోస్టాఫీసులో అమలవుతున్న ఆధార్, పాన్‌కార్డు, పాస్‌పోర్టు, బీమా తదితర సేవలకు సంబంధించి ప్రత్యేక శిబిరం నిర్వహించారు. మొత్తం 650 మందికి సేవలు అందించారు. అనంతరం సాయంత్రం ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో శ్రీలత మాట్లాడారు. పోస్టాఫీసు లేని ఊరులేదని, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు పోస్టాఫీసు ద్వారా సులభంగా పొందవచ్చన్నారు. పుట్టిన వెంటనే ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకంలో చేర్పిస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రమాద బీమా వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో పోస్టాఫీసు సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ సూపరింటెండెంట్ పోస్టుమాస్టర్ టీఏవీ శర్మ, ఏఎస్‌పీలు చలపతి, సిద్ధార్థ, నవీన్, ఏడీ నరేంద్ర, ఎంపీపీ మంద జ్యోతి, వైస్ ఎంపీపీ శమంత, సర్పంచ్ శమంతకమణి, ఆర్డీఓ సూరజ్‌కుమార్, ఎంపీడీఓ వెంకట్రాములు, పోస్టుమాస్టర్లు కృష్ణయ్య, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీలత